**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29.07.2018.**

# <u>మళ్ళీ పాత పద్దతలకు క్రమ శిక్షణకు, శ్రీకారం చుడుతున్న నూతన పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గా భాద్యతలను చేపట్టిన శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు, శారీరక దారుడ్యం కూడా పోలీసుల విధులలో ఒక భాగంగా భావించి పోలీస్ సిబ్బందికి శరీర ధారుడ్యం కూడా సరిగా ఉండాలని గట్టిగా నమ్మిన పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు గారు విజయవాడ నగరంలోని సిబ్బందికి ప్రతి శుక్రవారం సాయుదదళాలవారికి, ప్రతి శనివారం శాంతిభద్రతలవారికి మరియు ప్రతి ఆదివారం ట్రాఫిక్ పోలీసువారకి డ్రిల్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.

విజయవాడ పోలీస్ కమీషనర్‌గా భాద్యతలను చేపట్టిన తరువాత విజయవాడ నగరంలోని పోలీస్‌స్టేషన్‌లను అకస్మాత్తుగా తనికి చేసి పోలీస్‌స్టేషన్‌లలోని రికార్డులను పరిశీలించడం జరిగింది. దీని వలన అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఆఫీసర్‌లు మరియు సిబ్బంది యావన్మంది అప్రమత్తమై తమ పాత రికార్డులను అప్‌డేట్ చేయడం మొదలుపెట్టినట్లు అని తెలుస్తుంది.

విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు గారు దీన్నిబట్టి సిబ్బందిలో శారీరక ధారుడ్యం, పోలీస్‌స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న రికార్డులను అప్ డేట్ చేయడం క్రమశిక్షణా చర్యలలో భాగంగా భావించినట్లు తెలుస్తుంది.

--xx--